
# వెర్రినాన్న శోభనం

చెలికాని శ్రీ రామారావుగారు.

మాయింట్లో పచ్చని తోరణాలతోను, వచ్చే చుట్టాలతోను, దిగేచుట్టాలతోను, కలకలలాడుతోంది. అమ్మ పనులతొందర్లోవుంది. యీగొడవంతా యేంటో నాకర్థంఅయిందికాదు. యెవళ్లనైనా పిలిస్తే, యేదోపనుందని చక్కాబోడం, యెన్నడూలేని ఆనందములో మాఅమ్మమ్మ ఝూదిలాడుతోంది.

అమ్మ సావిట్లోకొచ్చి యేదో ఘరమాయిస్తోంది. పిలిచి సంగతంతా అడగాలని "నీకెందుకీ గొడవని" రం కేస్తుందేమోఅని భయం. యెలాఅయితేం క్రియకి "యేంటీవాళగొడవని" అడిగేశాను. అమ్మ నవ్వింది. నానుదురుమీాద చేతులేసి, చెంపలుతాకేలా ముద్దుపెట్టుకుంది. "వెర్రినాన్నా యివాళ నీకు శోభనం" అంది. అంటే యేంటో అర్థం అయిందికాదు. "అంటే యేంటి" అన్నా కొంచంజడుస్తూను 'అయ్యో' వెర్రినాన్నా! యివాళ పద్మాన్ని నిన్ను గదిలోకి పంపుతారు" అని చెబుతోండగానే యెవరో అవతల అమ్మగారూ! అని పిలుపు. అమ్మ వెళ్లింది. నే ఆలోచనలో పడ్డా. పద్మను నన్ను గదిలోకి పంపడం యేంటి? యిదివరకెప్పుడూ గదిలోకి పోడంలే. అవును యిదేదోవుంది. అందుకేకామోసు యీామధ్య పద్మ ఆడుకోడానికి రాడంలేదు. మేంమొతసరదాగా ఆడుకునేవాళ్లం. ఆమెకి నేఅంటే యెంతోయిష్టం. నాకూఅంతే. ఆటల్లో నేకొట్టినా పాపం! యేడ్చేదిగాదు. అప్పుడప్పుడు పిచ్చికోపం వొచ్చిందంటే మాత్రం వొళ్లంతా రక్కేసేది. యెంతసేపు ఆడుకున్నా యింకా, యింకా ఆడుకోవాలనే వుండేది.



తొమ్మిదైంది. భోజనాలయాయి. నాకుపట్టుకోటు పంట్లాంతొడిగింది మాఅమ్మమ్మ. వీధిలో వాయిద్యాలు కోట గంగిరెత్తెలా మోగుతున్నాయి. మానాన్న పడకగదిలోకి పద్మను నన్ను తీసుకెళ్లారు. పద్మ ముఖం వేలేసింది, కాని క్రీగంటితో నన్ను చూస్తునేవుంది. ఆడుకోడానికి

రాడంలేదేం అని అడగాలనుకున్నా కాని యెందుకని వూరుకున్నా. మమ్మల్నిద్దర్ని మానాన్న పట్టిమంచంమీద కూచోబెట్టారు. అమ్మలక్కలంతా యెదురుగా నిలుచున్నారు. పద్మ ముగ్ధలా మోకాళ్లమీద బుర్రవాల్చింది ఆబుర్రెత్తి యిదంతా యేంటి? అని అడగాలనుకున్నా. పద్మ చేత నాబుగ్గలికి గంధం రాయించారు. చల్లగా వొంటికి తగిలేసరికి వుల్లుజల్లుమంది. యింకరాయొద్దన్నా. కాదలా రాయాలన్నారు. యేమాత్రం రాస్తుందో రాయమని కోటుచేతులు పైకి యెగదోశాను కాస్త ముందికి స్తమాయించి. అమ్మ పద్మచేయట్టుకుని నారెండు బుగ్గలికి రాయించింది. పద్మచేయిపట్టుకుని వెనక్కి మెలిపెట్టాను. పద్మ యేడ్చింది. అంతానవ్వారు. పడుచుపిల్లలు ముసలి ముత్తైదువుల చాటునుంచి సోద్యంగా చూస్తున్నారు.

ఆగదిలోంచి అంతా వెళ్లిపోయారు. పద్మ నేను వున్నాం.

పద్మ గడ్డంకింద చేయేసి పైకెత్తేను కోపంగా నాచేయి వెనక్కితోసేసింది 'నేనేంచేశాను? నువ్వే గంధం రాయద్దంటె రాసేవు. మరలా యెందుకురాయాలి? ఆమె నవ్వింది అపుడే వాన కుర్సి వెల్సినట్టు. ఆకనురెప్ప వెంట్రుకలు ముద్దలు ముద్దలుగా వున్నాయి. ఆ తెల్లని ముఖంమీద యెర్రనిచుక్క యెంతో అందంగావుంది. ఆముకం చూసేసరికి ముద్దెట్టుకోవాలని బుద్ధిపుట్టింది.

చెవ్వులదగ్గర చేతులేశాను ఆమెకదల్లేదు. మెదల్లేదు. నేమెల్లగా ఆమెబులగ్గదగ్గరికి నాపెదాలుపోనిచ్చాను. తలుపవతలనవ్వులువినిపించాయి. ఆమె విదలించుకుంది. యింకా యెందుకాకోపం అని చేయట్టుకున్నా చేతిగాజు చిట్లింది. ఆమె తాచుపాములా లేచింది. పిల్లిలా నామొడంతా రక్కింది. నాకోపంవొచ్చింది కొట్టెయాలని కలియబడ్డాను. మళ్లీ తలుపవతల పక పక నవ్వులు వినిపించాయి. చప్పుడవకుండా లేచి తలుపుగెడతీశాను. అంతా చాలామంది వున్నారు. పాపం! తలపుతీసేసరికి వొకళ్లమీద వొకళ్లు వుండచుట్టుకు పడ్డారు. నాకు నవ్వొచ్చింది. మాపద్మకూడ నవ్వింది. ఈ దెబ్బతో మాయిద్దరి కీరాజీకిరిగింది.

నే పక్కమీద వెల్లకిలా పడుకుని పరంజాకేసి సూస్తూన్నా యీగోడవంతా యేంటని.

పద్మ నాగుండెలమీద చేయివేసి వారగా పడుకుని నాముఖంకేసి చూస్తోంది. మిద్దిమీద యేదో చప్పుడైంది. పద్మ నన్ను గట్టిగా కావలించుకుంది. గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. అంతకంతకు మీద చప్పుడెక్కువవుతుంది నాకూ భయంపుట్టింది "అయ్యో!"అని ఆడదిగనక పద్మ అనేసింది. అవతల్నుంచి "ఫరవాలేదు" అని ప్రత్యుత్తరం వొచ్చింది. అంతకంతకు చప్పుడెక్కువయింది. మనుషులు పరుగెడుతూన్నట్టు...మళ్లీ ఆగిపోయినట్టు వినబడుతున్నాయి. నాకూ గాబరా జాస్తీ అయింది. కానినేమొగవాణ్ణి అవడంచాత కాస్త గుండెల్ని స్తాయిజేసుకోగల్గాను. పద్మ మాత్రం కూనిరాగం తీస్తూంది. అవతలనుంచి పరవాలేదమ్మ అని వోదార్పులు. దొంగాడు కిందకిదిగి తన్నేలా వున్నాడు. అందులోనూ మాతాతయ్య యీగదిలోనే చచ్చాట్ట. బహుశా మాతాతే దయ్యంఅయి వచ్చాడేమో నాన్న తద్దినాలు పెట్టడంలేదని. ఈకొత్త సంగతొకటి గ్యాపకం వొచ్చింది. మరీ గాభరా హెచ్చింది. పద్మమాత్రం గట్టిగా కావలించుని యేకధాటీగా యేడుస్తుంది. నాకేం పాలిపోయిందికాదు. పద్మని విదలించుకుని మంచందిగి అమ్మని కేకేసి సంగతంతా చెప్పాను. "యెలకలకోసం పిల్లులట్టా ప

రుగులెడతాయి. అంతేనానా్న పోయిపండుకోండి" అంది మల్లీ అక్కడే మేం యిద్దరం పండుకోడం నాకు భయంగానేవుంది. అమ్మనికూడా యిక్కడేపడుకోమన్నా. పడుకోకూడదంది. అయితే మామ్మూలుగా నాగదిలో అక్కా నేను పడుకుంటాం అన్నా. యెంతచెప్పినా వొప్పుకుంది కాదు. తలుపు అవతల గొళ్లెంవేసి చక్కావెల్లింది. పద్మ యేడ్పు లంకించుకుంది. తలుపు తీసుకుని అమ్మ వొచ్చింది. 'అమ్మ' పడుకుంటేనే కాని పడుకోను భయంవేస్తూంది అని కూసుంది పద్మ.

సరేనని మమ్మల్నిద్దర్ని మామ్మూలుగా పెద్దమంచంమీద పడుకోమంది తాను చిన్నమంచంవేసుకుని. నేనా పెద్దమంచంమీదింక పడుకోనన్నా. పరవాలేదు నేజోకొడతానంది. అలాఐతే గు నీపక్కలోనే పడుకుంటానన్నా. పద్మని ఆ పెద్దమంచంమీద పడుకోమంది. నేను అమ్మపక్కలో హాయిగా పడుకున్నా.

# తాముపన్ని నవలలో తామే.

నెలకంటి లక్ష్మీనరసింహ మూర్తిగారు.

ముఖ్యపాత్రములు

పురుషులు

వకీలు—రమణారావు బి. ఎ. బి. యెల్

వకీలు మేనల్లుడు—శంకరం బి. ఎ

వకీలు బంట్రోతు—వెంకడు

స్త్రీలు

శ్యామలరావు వకీలుకు మూర్తె సుశీల

సుశీలపెత్తల్లి—మీనాక్షి

౧

రమణారావు అతి కష్టముమీద బి. ఎ. బి. ఎల్ ప్యాసు అయి ప్లీడరుపట్టా పుచ్చుకొన్నాడు. ఈతని మేనల్లుడైన శంకరమును చేరదీసి వానికి చదువుచెప్పించెను. శంకరం తల్లితండ్రులు ఆతని చిన్నవయస్సునే గతించిరి. శంకరం బి. యె. ప్యాసుఅయినాడు. ఈతను తన మేనమామ వద్ద ప్లీడరుతక్పీదు అవుచున్నాడు. రమణారావు భార్యగతించి రెండు వర్షంబులు కావచ్చినది. ఈతను మరల వివాహము చేసుకొనలేదు. ఈతనికి భార్యఅనుమాట తలుచుకుంటే భయం వేస్తుంది. ఆడవాళ్లు బహుంగ మ్యాలివాళ్లని యీతని యభిప్రాయము.

ఇల్లూడ రోయీనాడు శంకరంబల్లమీద కాగితములను కలములను తోసివైచి కోపముతో వెధవపని యింక నేను చేయను ఎన్నిమారులు యడిగినా మేనమామ పెల్లికి యిప్పుడు తొందరయేమివచ్చిందంటాడు. నాకు యిప్పుడు ఇరువది సంవత్సరములు దాటినవి, బి ఏ ప్యాసయినాను. ఇంకా యెన్నాళ్లు యీ బ్రహ్మచర్యం? మేనమామ వచ్చినతరువాత యీవిషయము స్పష్టంగాఅడిగి పెళ్లిచేయనంటే దేశాంతరం లేచిపోతాను అని విసుగుకొనుచు కలము క్రిందపడవేసినాడు. ఆసమయమునందే మనరమణారావు ఆగదిలోనికి ప్రవేశించినాడు. వారికి యీక్రింది సంభాషణము జరిగినది.

ఓరినిర్భాగ్యుడా! కాగితాలన్నీ అలాక్రిందవేసినావేమిరా!

81